
# ధర్మపాదం

బి. శ్రీరామ్ రెడ్డి



సబిన్‌స్పెక్టర్ సర్దార్ 'ఖట్మల్‌సింగ్" ఆరో సారి గట్టిగా అరిచాడు - కానిస్టేబుల్సును వరుసగా ఒక్కొక్కర్నే పిలిచి.

అన్యాయాక్రమా లాప్రాంతంలో రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ప్రభుత్వంవారు బాగా ఆలోచించి క్రొత్తగా ఒక పోలీస్ స్టేషన్ను నెలకొల్పారు. దాని కధికారి 'ఖట్మల్‌సింగ్.'

అదేమి చిత్రమోగాని, సర్దార్జీ సబిన్‌స్పెక్టరుగా వచ్చాక ఒక చిన్న దొంగతనం, నేరంగాని దొమ్మీ నేరంగాని కనీసం ఖూనీకేసైనా గాని రాలేదు.

కానిస్టేబుల్సుకు పని తక్కువై పోయి బద్ధకం ఎక్కువైంది. రామరాజ్యంలోనైనా చిన్నపాటితగవు లుండేవేమో కాని సర్దార్జీ 'ఖట్మల్‌సింగ్' రక్షణ యున్న ఆ ప్రాంతంలో యిప్పుడొక చిన్న చీమైనా చిటుక్కు మనడం లేదు ఊరకుక్కైనా భౌమనడం లేదు. చూసే వారికా ప్రాంతంలో ధర్మం నాలుగు పాదాలకు రెట్టింపు ఎనిమిది పాదాలతో నడుస్తున్నట్టే తోస్తుంది.

'ఏయ్ హెడ్కానిస్టేబిల్' బెత్తాన్ని బల్లకేసికొట్టి గట్టిగా పిలిచాడు సబిన్‌స్పెక్టరు.

ఆ హెడ్కానిస్టేబిల్ చెవిటి చెన్నయ్య పేరుకు తగ్గట్టు ఆయన కంతులేని చెముడు.

'చూశావా యివి"అన్నాడు సబిన్‌స్పెక్టర్ నిన్ననే టపాలో వచ్చిన కాగితాల్ని చూపుతూ

'బాగానే మేశాయండి. పొట్ట లుబ్బిపోయినాయండి" అన్నాడు హెడ్కానిస్టేబిల్ అటెన్షన్ పొజిషన్‌లో నుంచుని.

'ఏం మేశాయి నీ మెదడునా ? అడిగేదొహటి చెప్పేదొహటి. అరేభాయ్ యీ కాగితాలు చూశావా అంటున్నా. అంత చెముడైతే అట్లకాడ చెవుల్లో పెట్టి గెలుకు గుబులేమైనా వుంటే వూడిపోతుంది పాడు మొహం నీవూనూ ' అన్నాడు సబిన్‌స్పెక్టర్ 'ఖట్మల్‌సింగ్ ' కోపంగా.

'క్రొత్తగా తెచ్చారుగదా రెండు మేకల్ని. అవి బాగా మేశాయో లేదో అని అడుగుతున్నారనుకున్నానండి" అన్నాడు చెవిటి చెన్నయ్య నసుగుతూ.

పై ఆఫీసువారు పంపేరీ కాగితాలు. మనం యింతవరకొక్క చిన్న కేసైనా పెట్టుకోడంగాని, నమోదు చేయడం గాని లేదంటూ అంటే యీ ప్రాంతంలో ఎలాటి అల్లర్లు జరగడం లేదన్నమాట ఆలోచించి చూస్తే యిక్కడ పోలీసు బలగం అనవసరమేమో' అని అంటున్నారని యించుమించు చెవిటి చెన్నయ్య చెవిలో నోరెట్టి చెప్పాడు సబిన్‌స్పెక్టర్.

ఆలానా " అని నోరు తెరచి వుండిపోయాడు హెడ్కానిస్టేబిల్

'నంబర్ ఫోర్ ట్వెంటీ"పిలిచాడు ఖట్మల్‌సింగ్.

'యస్ సార్ " అంటూవచ్చి సెల్యూట్ చేశాడు నంబర్ ఫోర్ ట్వెంటీ నలీనాధ్ .

'నంబర్ త్రీ ట్వెంటీ' అనగానే పరిగెత్తుకొచ్చాడు దోమలదాసు .

ఈ విధంగానే ఈగస్వామి' మొదలగు కానిస్టేబుల్స్‌ను పిలిచి వరుసలో నుంచోబెట్టి పరుష వాక్యాలు వడ్డించి ప్రశ్నల వర్షం కురిపించాడు ఖట్మల్ సింగ్

'చూడండీ యిదిఅసలే రిట్రెంచిమెంటుపిరేడు. ప్రభుత్వపు బొక్కసానికో పెద్దపాటి బొక్క పడిందట ఆ బొక్కను పూడ్చు కోటానికై విశ్వ ప్రయత్నాలుచేసి విసిగిపోయాక చిన్న చిట్కా కనుకున్నారట ఆ చిట్కా ఏంటో తెలుసా

'రిట్రెంచిమెంటు" అంటే ప్రతి డిపార్టుమెంటులో కొంతమందిని ఉద్యోగాలనుండి తొలగించి వారి జీతాలను ఆదా చేయగా మిగిలిన ఆ రొఖ్ఖంతో బొక్కసంలోని బొక్కను పూడ్చుతారట నేను క్రొత్తగా రిక్రూటయిన వాడిని. యించు మించు మీ సర్వీసు గూడ మామూలే. ఇంతవరకు మన మొక్క కేసైనా పెట్టి చూపెట్టనందుకు అనవసరపు జాబితాలోకి మన పేర్లు గూడ యెక్కనూ వచ్చు. ఉద్యోగా లూడనూ వచ్చు. కాబట్టి ముఖ్యంగా మన ఉద్యోగాలను రక్షించు కోవాలంటే, ప్రతి

వాడు కష్టపడాలి. కనీసం రోజుకు పది కేసులైనా నమోదు చేయాలి తెలిసిందా" అని బాదలు చెల్పి బోధజేశాడు. కేసులు పట్టుకురాని వాడికి వార్నింగులు జారీ చేస్తానన్నాడు.

* * *

"అరే అరవమాకు నీ అబ్బ సొమ్మేదో పోయి నట్టు, చప్పుడు చేస్తే గడ్డాని కగ్గి వ్రేలేస్తానంటూ" లాక్కొచ్చాడు. నంబర్ త్రీట్వెంటీ 'దోమల దాసు" దొంగను కాదు బాబయ్యా అని గింజుకుంటున్న ఒక ముసలి వాడిని, వాడి వెనకాలే ఐదేళ్ళ కుర్రాడొక డొచ్చాడు.

సబిన్‌స్పెక్టర్ వీపిగా గడ్డం మీసాలు సవరించుకొని బెత్తాన్నూపుతూ దోమల దాసు కేసి చూసి. ఏం చేశాడీ ముసిలాడు?' అని అడిగాడు అధికార పూర్వకంగా!

'సార్ నేను బూడిదబ్రిడ్జీ మలుపు దగ్గర నుంచున్నానండి. యీ ముసిలాడు అంత దూరాన్నుంచి పోతున్నాడండి యీ పిల్లాడు యెనకాలే ఏడుస్తూ వస్తున్నాడండి. యెనక్కి మల్లీ 'రా రా బుల్లోడా' అని ముసిలాడుపిలుస్తుంటే నేను రానుపో అని పిల్లాడు యెనకెనక్కి తగ్గుతుండాడండి, నాకను మాన మొచ్చేసింది. యీడుగనక వాడ్ని దొంగతనంగా యెత్తుకెల్లడంలేదుకదా అని అనుకున్నానండి. యీ మధ్య పిల్లల దొంగతనం బాగా జరుగుతున్నదని పేపర్లోనూని మీరేగదాండి మొన్న చెప్పిరి అది గుర్తుంచుకొని వీడు అరుస్తున్నా యినకుండ లాక్కొచ్చానండి' అన్నాడు దోమల దాసు.

'బాబుగారూ నేను పిల్లల్ని దొంగిలించేవోడ్ని కాదండి. వీడు నా మనవడు. కూతురి కొడుకండి." అన్నాడు ముసలివాడు రుద్ధకంఠంతో.

షటప్ నీ నక్క వినయాలు నాకు బాగా తెలుసు ఏయ్ హెడ్కానిస్టేబిల్ ఫైళ్ళు తీసుకురా" అన్నాడు ఖట్మల్‌సింగ్

'ఇదిగోనండి."

నీ పేరేమన్నావ్?" యించుమించు గర్జించినట్టు ప్రశ్నించాడు సబిన్‌స్పెక్టర్ ముసలివాడిని.

'కామయ్యంటారు బాబు.'

'మరి వీడిపేరు?'

'కిష్టిగాడు'

'ఎలాంటి సంబంధం"

"తాతా మనవలమండి.'

'అలా చెప్పొద్దన్నాం గదా?" విసుక్కున్నాడు హెడ్కానిస్టేబిల్.

'నిజంగా మే మంతేనండి' ఏడ్చాడు ముసలి.

'నంబర్ టూఫిఫ్టీ వీళ్ళని లాకప్ రూములో తోసేయ్" అని ఆర్డరు జారీచేశాడు సబిన్‌స్పెక్టర్ సర్దార్జీ.

'బాబూ నీ కాళ్ళట్టుకుంటా నేను దొంగను. దగాకోరును కానండి నీతి, నిజాయితీగా బ్రతికేవాణ్ణండి వాడు పరాయివాడుకాడు నా కూతురు కొడుకండి' అంటూ ఖట్మల్‌సింగ్ కాళ్లు పట్టుకున్నాడు ముసలి కామయ్య.

'యూ రోగ్, గెటవుట్' అన్నాడు బూటు కాలితో తన్ని, సబిన్‌స్పెక్టర్ కోపంగా

ఈగస్వామి తాతా మనవళ్ళను లాకప్ రూంలోకి తోసేశాడు.

* * *

నంబర్ ఫోర్‌ట్వెంటీ 'నల్లీనాథ్' చెమటలు కక్కుతూవచ్చి, సబిన్‌స్పెక్టరుకు సెల్యూట్ చేశాడు వెనకాలే ఓ యువకుడు వచ్చాడు. చామన ఛాయ పొడుగాటి మనిషి కొద్దిగా చిరిగిన షర్టు నల్లని ప్యాంటు పెరిగిన వెంట్రుకలు మాసినగడ్డం అరిగిపోయిన చెప్పులు అచ్చం సినిమాలోని భగ్న ప్రేమికుడిలా వున్నాడు.

హెడ్కానిస్టేబిల్ ఫైళ్లు పెన్ను పుచ్చుకుని పరుగెత్తుకొచ్చాడు వివరాలు వ్రాసుకోడానికి

సబిన్‌స్పెక్టర్ సర్దార్జీ వివరాలు చెప్పమన్నాడు.

నల్లీనాథ్ అటెన్షన్ పొజిషన్‌లో నుంచుని, 'సార్ ఈయన పండ్లంగడిలో దొంగ కుక్కలా పచార్లు చేస్తున్నాడండి రోజు అక్కడేవో పండ్ల దొంగతనాలు జరుగుతున్నాయని యీమధ్య పుకార్లు లేచాయి. నేనీయన మీద ఓ కన్ను వేసే వుంచానండి" అంటుండగా..

"సర్ ఐ యామ్ నాట్ థీఫ్' అన్నాడు యువకుడు

ఖట్మల్‌సింగు నోరుతెరిచాడు ఆయన వేషాన్ని, మాట్లాడిన యింగ్లీషును చూసి

'ఆర్ యూ ఏ గ్రాడ్యుయేట్?'

'యస్ సర్ ఐ హ్యావ్ పాస్ డ్ ఎం. ఎ. టూ ఇయర్స్ బ్యాక్' అన్నాడా యువకుడు విషాదంగా.

సో నీవు నిరుద్యోగి వన్నమాట అవుతే పండ్లబజారులో చేస్తున్న పనేమిటో?"

'పండ్లు కొంటున్నానండి'

'ఎలాటి పండ్లు

'కుళ్ళిపోయిన మామిడి పండ్లండీ' అన్నాడు మధ్యలో కానిస్టేబిల్ నల్లీనాథ్.

'కుళ్ళిపోయిన పండ్లుకొన్నది నిజమేనా'

'నిజమేనండీ'

'కుళ్ళిన పండ్లలో కలరా క్రిములుంటాయని తెలియదా?'

'తెలుసండీ!' నవిగాడు యువకుడు.

"తెలిసీ నీ విలాంటి తప్పు చేశావంటే ఒక విధంగా ఆత్మహత్యకు పూనుకున్నా వన్నమాట"

కాదండి'

కుళ్ళిన పండ్లు తినడం కలరా క్రిములు నీ శరీరంలోకి ప్రాకడం, వ్యాధి సోకడం ఆ పైన చనిపోవడం యివంతా ఉట్టినంటావా? ఇది క్షమించరాని నేరం. నిన్ను ఆత్మహత్యా నేరం క్రింద అరెస్టు చేస్తున్నాను.'

* * *

'దొరగారూ మీరు గనక దయదలచక పోతే నాకు దిక్కూ మొక్కూ వుండదండి. సచ్చేయేళ్ళకు గొంతుల గంజినీళ్ళు పోసి, ఆ పైన మట్టిల కలిపేసేందుకు ముద్దుల కొడుకున్నడన్న ఆశతోనే బ్రతుకుతున్న నండి. మీ పాదాల సేవ సేస్తానండి నా కొడుకు నెతికిపెట్టండి" అని భోరున ఏడ్చిందొక యువతి సబిన్‌స్పెక్టర్ ఖట్మల్‌సింగుతో తన బాధనంతా వెల్లడి చేస్తూ

కేసులమీద కేసులు రావడంచూసి సబిన్‌స్పెక్టర్ లోలోన మురిసిపోయాడు ఇప్పుడతనికి కావల్సింది వాటిమీద రాబడిమాత్రమే.

యమధర్మరాజు మృతజీవుల ధర్మాధర్మాలను పరిశీలించే పగిది, వచ్చిన ఆ పేద యువతిని ఎగాదిగా చూసి రత్నఖచిత సింహాసనంగా మార్చి, జేరగిలబడి ఎదురుగానున్న టేబిల్‌ను పాదపీఠంగా సరిపెట్టుకుని యక్షగానంలోని రాక్షసుడు గావుకేక వేసినట్టు హెడ్కానిస్టేబిల్ అని కేక వేశాడు.

చావు బ్రతుకుల లెఖ్ఖలు వేసి చిట్టాలు వ్రాసే చిత్రగుప్తుని మాదిరి టోపీ పెట్టుకుని ఫైళ్ళు సర్దుకుంటూ పరుగెత్తుకొచ్చాడు చెన్నయ్య.

'ముందు నీ పేరు చెప్పు' అధికార పూర్వకంగా అడిగాడు సబిన్‌స్పెక్టర్.

"నన్ను దిడ్డిగారి దొడ్డమ్మంటారు బాబు". ఇంతవరకు రాకపోయె. మీకు పున్నెముంటుంది. కాస్త యెతికిపెట్టండి."

"అబ్బాయి కెన్నేళ్ళుంటాయి?" ప్రశ్నించాడు సబిన్‌స్పెక్టర్.

"మొన్న దసరా పండక్కి నాలుగేండ్లు దాటి

---

# మామయ్య డిక్షనరీ



| | | |
|---|---|---|
| | | వైనతేయులు.' వైనుకి అలవాటు పడినవారు. |
| కామందు | : | 'మందు'నందించేవాడు |
| మందుడు | : | మందు తాగినవాడు. |
| బీరెండ | . | బీరు తాగడానికి అనువైన ఎండ. |
| సమావేశం | : | వ్యక్తిగతంగా ఏపనీ చేయలేని లేక చేయ రానికొంతమందిమనుషులు సమష్టిగాతాము ఏపనీ చేయలేమనీ లేదా సాధించలేమనే నిర్ణయానికి రావడానికై సమంగా ఆవేశం ప్రదర్శించే సభ. |

ఐదో ఏడు వచ్చిందండి '

'నలుపా? తెలుపా? పొడుగా? పొట్టియా? వివరంగా చెప్పు అన్నాడు చెన్నయ్య. కొత్త యువతి ముందుకు వంగి చేతిని చెవిదగ్గర వుంచితూ

'చామనఛాయ కుర్రాడండి. మాటలు గూడ అంత బాగారావు. గళ్ళ చొక్కా, కాకి నిక్కరు వేసికున్నాడండి పోతే అబ్బాయి బుగమీద ఓ నయా పైసా వెడల్పున పుట్టుమచ్చ వుందండి "

హెడ్కానిస్టేబిల్ చెన్నయ్య వివరాలు బరబర మని కాగితాలు మీది కెక్కిస్తున్నాడు.

ఫోర్ ట్వెంటీ నల్లినాథ్ త్రీ ట్వెంటీ 'దోమల దాసు' ను చాటుకు పిలిచి. 'ఒరేయ్ ' ప్రొద్దుటి కుర్రాడికి అచ్చం యీమె చెప్పిన పోలికలే వున్నాయిరా అన్నాడు మెల్లగా..

'అవును- నా కలానే తోచిం దనుకో' అభిప్రాయం వెల్లడి చేశాడు దోమలదాసు.

దొడ్డమ్మా తప్పకుండా నీబిడ్డణ్ణి నీ కప్పజెప్పే బాధ్యత మాది. కాని నీవు కొంతఖర్చు భరించాల్సి వుంటుంది. కానిస్టేబుళ్ళు కాళ్ళరిగే వరకూ తిరగాలి అప్పుడప్పుడు వాళ్ళ గొంతులెండిపోతాయి వాటినితడపడానికి పానీయాల అవసరముంటుంది. కాబట్టి నీవు యీ ఖర్చులకని ఓ యాభై రూపాయలన్నా ముట్టజెప్పంది కార్యం కానింతైనాముందుకు జరగదు." అన్నాడు సబిన్స్పెక్టర్.

'పదిళ్ళలో ఎంగిలి కంచాలుతోమి ప్రతిరేదాన్ని యాభై రూపాయి లెక్కడినుండి తేగల్ను మీలాంటి వారి దయవల్ల యింతముద్ద మింగ గలుగుతున్నా' నంది అమె తన జీవన విధానాన్ని క్లుప్తంగా వివరిస్తూ.

'ముందే చెప్పాం గదా ఏభై రూపాయలకు ఒక గవ్వ తక్కువైనా కార్యం ఒక రూపానికి రాదని నీ కొడుకును చూడాలనుకుంటే నువ్వే తెచ్చిస్తావ్ లేదా చక్కాపోతావ్ " అన్నాడు హెడ్కానిస్టేబిల్ చెన్నయ్య కుండ బద్దలుకొట్టినట్లు.

"ఖర్చుల క్రిందనే అనుకోండి మరే దేనికైనా కానీండి. అంత డబ్బు యిచ్చుకోలే' నని కాళ్ళా వేళ్ళాపడింది దిడ్డిదారి దొడ్డమ్మ.

సబిన్స్పెక్టర్ హృదయం కరిగి సెలయేరైపార లేదు రక్తమాంసా లుడిగి కఠిన పాషాణంగా మారిపోయింది.

* * * *

'కుర్రాడి తల్లి తిరిగి తిరిగి ఎలాగు యిక్కడికి రాకతప్పదు ఆనవాళ్ల ప్రకారం వీడే వాడై వున్నట్లుంది ముసిలాడు వీడికి తాతనేకావచ్చు అందుకే వాడు మాటిమాటికి తాతా పోదాంఎద అంటున్నాడు సార్ ' అని చెన్నయ్య ఖిట్మల్సింగుతో చెప్పాడు.

'నంబర్ త్రీట్వెంటీ "

"యస్ సార్ "

'కుర్రాణ్ణి వేరే రూములో వుంచు. చాక్లెట్లో, బిస్కెట్లో యిప్పించి ముసలివాడిని మరచిపోయే వుపాయం చూడు." ఆజ్ఞాపించాడు సబిన్స్పెక్టర్.

త్రీట్వెంటీ దోమలదాసు యిచ్చిన బిస్కెట్లు చాక్లెట్లు నములుతూ తాతా అని ఏడ్వనారంభించాడు కుర్రాడు.

'వాడు మీ తాతగాడు దొంగ, బూచి దయ్యం అని చెప్పాడు దోమలదాసు. అయినా ముసలాణ్ణి మా తాతనే అంటున్నాడు కుర్రాడు

* * *

నుదుట నిండిన స్వేదబిందువుల్ని కొంగుతో తుడుచుకొని చిరిగిపోయిన రవికెలో నుండి తెల్లగా కన్పిస్తున్న ఆ మేని భాగాల్ని కప్పుకుంటూ, కొంగు ముడి విప్పి ఐదు ఏదులు బయటకు తీసింది దొడ్డమ్మ వంటగిన్నెలు తోమగా అంటిన మసి యింకా ఆ చేతులమీద ఆనవాలుగా నిల్చిపోయింది. ఆమె జీవితమే గతుకుల మయమని కట్టిన ఆ అతుకుల చీర సాక్ష్యం చెబుతూంది. కాలే కడుపుకు మాడిన మెతుకులైనా సరిగా దొరకడంలేదని ఆమెలోని ప్రత్యణువు తెల్పుతూంది. ఆమె ఏదో ఆశతో జీవిస్తున్న ఒక అస్థిపంజరం ఆ ఆశాదీపా న్నార్పకోగూడదనే పేరాశతో చేసిన రుణం కొంగు ముడినుండి తీసిన యేభై రూపాయిలు.

సబిన్స్పెక్టరు ఠీవిగా ఒకసారి గడ్డం మీసాలు సవరించుకుని కుర్రాణ్ణి తీసుకురమ్మని ఆర్డరు జారీ చేశాడు.

గునగున మని నడచివచ్చిన తన కొడుకు కిష్టిగాణ్ణిచూసి, దొడ్డమ్మ హృదయం పారిజాత కుసుమంలా విరిసి ముడిసింది.

'అమ్మా " అన్నాడు కుర్రాడు

'బిడ్డా!" అన్నది తల్లి.

'ప్రొద్దుటినుండి నీకోసమని కన్నుల్లో దీపాలు వెలిగించి వెతికాను గదరా ఎక్కడున్నావురా యింతసేపు' అంది మమకారంతో మాతృమూర్తి

'అమ్మా తాత " అన్నాడు కుర్రాడు ముసలి రామయ్య వున్న రూముకేసి చూపుతూ.

ప్రొద్దున కూలినిమిత్తం వెళ్ళిన తండ్రి జ్ఞాపకం వచ్చాడు దొడ్డమ్మకు అవును వీడు తాత వెనకాలే తాతా తాతా అంటూ తిరుగుతాడు తను ఇరుగింటికో పొరుగింటికో పోయినప్పుడు వీడూ ఆయన వెనకాలే వెళ్ళుండవచ్చు. ఐతే ఇంతకూ తనతండ్రి ఎక్కడ ? సందేహం బొడచూపింది దొడ్డమ్మకు.

'మామూలు " కోసమని వత్తిడి చేశాడు హెడ్కానిస్టేబిల్ చెన్నయ్య.

ఒక్కొక్కటే వరుసగా లెక్కించి ఐదువదులు సబిన్స్పెక్టరు చేతుల్లో వుంచింది దొడ్డమ్మ.

అప్పుడే లోని కడుగిడుతున్న అవినీతి నిరోధక శాఖాధికారి 'ధర్మపాదాన్ని' చూసి దిగ్గున లేచి నుంచుని సెల్యూట్ చేసి శిలాప్రతిమై పోయాడు సబిన్స్పెక్టర్,

దిడ్డిగారి దొడ్డమ్మ బిడ్డని తీసుకుని బైటకు నడిచింది. లాకప్ రూములోనుండి ముసలిరామయ్య కూతుర్ని పిలిచాడు,

'నాన్నా యిదేమిటి. నువ్వెందులోనా "అంది.

"అవునమ్మా యిదంతా వీడిపని. వద్దురో అంటే వెంటబడి వచ్చాడు' అని కిష్టిగాడి కేసి చూపించాడు ముసలి రామయ్య

నంబర్ ఫోర్ట్వెంటీ నల్లినాథ్ 'నీదారిన నీవు పోమ్మా !" అంటున్నాడు దొడ్డమ్మను

'ఈయనే మానాన్న. యిందుకో ఎందుకుం చారు ?" అంటున్నది.

'అవును ఆయనే దొంగ. నీకొడుకును దొంగిలించాడంటున్న దోమలదాసు."

ఐదువదులు అంతస్తులు మారుతున్నాయి. సబిన్స్పెక్టర్ ఖిట్మల్సింగు ధర్మపాదం చేతులుపుచ్చుకుని యివి మీ చేతులసలే కావు. నిజంగా కాళ్లు' అని అంటున్నాడు. ధర్మపాదం వదనాన ఒక దరహాసరేఖ వెలిగింది పాదద్వయం వచ్చిన త్రోవనే వెతుక్కుంటూ పోయింది. కాని మునుపటిలా బరువుగా కాదు. గాలికన్న చాలా తేలికగా మరి యిప్పుడవి ధర్మపాదాలో, అధర్మపాదాలో మీకే తెలియాలి

★

## చలోక్తులు

మూడో కంటివాడికి తెలియకుండా ఏ రహస్యమూ దాచలేని అభాగ్యురాలు పార్వతీదేవి.

— బాపు

* * *

తెలుగు సినిమా పరిశ్రమ' ప్రేక్షకులను పరిపరి విధాల 'శ్రమ' పెట్టడానికే శ్రమిస్తోంది.

* * *

కొన్ని తెలుగు దినపత్రికల సంపాదకీయాలకు ఆరుద్ర పెట్టిన పేరు 'వ్యాసపిండాలు.'

* * *

'తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు' అన్నారు మాజీ పెట్రోలియం మంత్రి కె. డి. మాలవీయ.

— ముళ్ళపూడి

ప్రజలేదైనా అడిగితే సున్నచుట్టడం సున్న తరవాత సున్నచుట్టి అది ప్రజలకి కొట్టడం మన నాయకుల కలవాటు.

— ఒక అరాచకీయ నాయకుడు